# లాసుగు

## కె.కె. రఘునందన

బస్సుకోసం ఎదురు చూసి ఎదురుచూసి ఎనుగెత్తి పోయారంతా! అందరి అంతరంగాల్లో అసహనం చీకటిలా పరుచుకోసాగింది

ఆచుట్టు ప్రక్కల పల్లె ప్రాంతాలన్నింటికీ కూడలి అది పట్నం వెళ్ళవలసి వస్తే అంతా ఆ కూడలినే ఆశ్రయిస్తారు

అక్కడ బస్సుకోసం నిరీక్షించే వారికి నిలువ నీడలేదు కూర్చోవాలంటే దుమ్ము, దూళి అనకుండా ఏరాయో, రప్పో క్రింద పడేసుకుని వుసూరుమంటూ చతికిల బడాలి పల్లెలక్కూడా ప్రెస్టేజ్ ప్రాకిందన్నట్టు బుజువు పరుస్తూ చాలామంది కుర్రాళ్ళు నిలువు జీతం తీసుకుంటూ నడుం పీకుతున్నా నిలబడ్డారు

అందరిలాగే బస్సుకోసం నిరీక్షిస్తున్న వారిలో రాఘవ ఒకడు అతనికారోజు అతిచికాగ్గా వుంది బస్సులు రాక పోవటం ముల్లులా గుచ్చుతూంది వచ్చిన బస్సు లేవీ ఆపకుండా పోవటం అక్కసు పెంచుతూంది'

ఎవరికి వారే నిట్టూరుస్తున్నారు బూతులు తిఘుతున్నారు మరి కొందరు

అందరి అసహనానికి కారణాలు ఏమో తెలీదు కాని, రాఘవ అలా కావటానికి కారణం అతనికి ఆ రోజు వుదయం పది గంటలకి విజయనగరంలో కలెక్టరేట్‌లో ఇంటర్వ్యూ వుంది అప్పటికీ రిటిన్ టెస్టులో నెగ్గటం వలన ఇంటర్వ్యూకి ఎలాగయినా హాజరై బాగా చేయాలనుకున్నాడు

రాఘవ గోల్డ్ మెడల్ తీసుకున్నా – అది మెడలో వేసుకుని తిరగటానికి తప్ప మరెందుకూ పనికి రాలేదు నిరుద్యోగం దయ్యంలా వదిలింది కాదు ఓ మడిచెక్క పొలం తండ్రి వారసత్వంగా లబించినా ఈ గడ్డు రోజుల్లో రోజు గట్టెక్కటం అసాధ్యమౌతూంది అందుకే వుద్యోగం కోసం ఎంతో ఆశతో వున్నాడు

కాని అతని ఆశలను అణగారుస్తూ అటంకాలు ఎదురౌతున్నాయి

ఈ లైను మరి బాగు పడదు అన్నాడు కసిగా రాఘవ

ఔను బాబయ్యా! మీ రన్నదే కరెక్టు మన ప్రభుత్వాలెన్ని మారినా మనూల్లు యిట్టాగే తగలడుతున్నాయి ఓ ఆసుపతిర్లేదు బస్సులు సమంగా లేవు వున్నవే టయానికి రావు ఎగువన జనాల్ని ఎక్కించుకుని యిక్కడ కొచ్చాక కాలీ లేదని చేతులూపేస్తారు ఏమిటో ఈ దిక్కుమాల్ని బస్సులు అన్నాడు ఆ జనంలో నాయకుడి లాంటి ఎరుకు నాయుడు

ఔను నిజం చెప్పావు! మన ప్రాంతంలో ప్రతీ ఎలక్షన్స్‌లో నాయకుల వూకదంపుడు ప్రసంగాలకి నాగుపాముల్లా తలలూపుతూ ఓట్లేసేస్తూ వెదవల్ని గెలిపిస్తున్నాం/అంతేగాని మన ప్రాంతం అబివృద్ధి చెందటం లేదు ఎక్కడుంది లోపం? మనలో నే! అడగందీ అమ్మయినా బువ్వ పెట్టదంటారు మన ప్రజలలో చైతన్యం రావాలి నాయకులు వూర్లో అడుగు పెట్టినపుడు నిలదీసి అడగాలి అదీపద్ధతి ఈరోజు నేను ఎన్నో ఆశలతో వుద్యోగం యింటర్వ్యూకి హాజరు కావాలనుకున్నాను కానీ ఏ బస్సు అందలేదు మీరంతా కూడా ముఖ్యమైన పనులకి తిలోదకాలివ్వ వలసి వస్తోంది. కానీ యిలాకాకూడదు దీనికి ఏదైనా పరిష్కారం ఆలోచించాలి మీ రంతా మీ అబిప్రాయాలు చెప్పండి" అని తన దీర్ఘోపన్యాసం ఆవేశంగా, అనర్గళంగా ముగించాడు రాఘవ

అదే సమయంలో – అమ్మో! అమ్మో అన్న అరుపులు వినిపించి అటు తిరిగారు

ఎవరో స్త్రీని మోసు కొచ్చారు నల్గురు

ఆమె 'గర్భిణీ స్త్రీ' అని, కానుపు కావటం కష్టమౌతూందని, వూర్లో మంత్రసాని ఎటో వెళ్ళిందని వెంటనే పట్నం ఆసుపత్రిలో చేర్పించాల్సి వుందని, ఎలాగయినా బస్సు ఆపాలని చెప్పాడు రాఘవతో ఒకడు

అక్కడే చాప పరచి పడుకోబెట్టారు ఆమెని

జనం పోగయారు

వచ్చే బస్సుని ఎలాగయినా ఆపి, ఎవరినైనా బ్రతిమిలాడి దింపించి ఆమెని ఎక్కించి ఆసుపత్రిలో జాయిన్ చేయవచ్చుని చెప్పాడు రాఘవ

అందరిలో పట్టుదల బయలు దేరింది

అయిదు నిముషాలు గడిచాయి

బస్సు హారన్ వినిపించింది

రాఘవతో పాటు మరి కొందరు రోడ్డుకి అడ్డంగా నిలబడ్డారు

బస్సాపాడు

బస్సు టాపు మీంచి జనం విరిగిన పక్షి రెక్కలా ఒక వైపుకి వాలిపోయింది బస్సు

కండక్టర్ దగ్గరకి వెళ్ళి పరిస్థితి వివరించాడు రాఘవ కండక్టర్ సానుభూతి కనపరచాడే కాని – బస్సులో ఎవర్ని దిగి పొమ్మనగలం రద్దీ ఎట్లా వుందో చూసారా! మా పరిస్థితి మాది అని రోడ్డుకి అడ్డంగా లెమ్మని ప్రాధేయ పడ్డాడు

రాఘవ అందర్నీ తప్పుకో న మని సౌంజ్ఞ చేశాడు

బస్సు కదిలి పోయింది

ఏవిఁటి బాబూ! తమరలాగ పిరికయినారు అన్నాడు ఎరుకునాయుడు బాదగా

తప్పు కండక్టర్‌ది కాదు ఈ ప్రాంతాన్ని ఏలే ప్రజానాయకులది. మనం యింత యిబ్బందులకు గురౌతున్నా సరే – మన విజ్ఞప్తులు పంపినా సరే బుట్ట దాఖలౌతున్నాయే కాని బస్సులు పడ్డం లేదు అని రాఘవ ముందుకు నడిచి గర్భిణీ స్త్రీని ఎడ్ల బండిలో విజయనగరం తీసుకెళ్ళడానికి ఏర్పాట్లు చేసాడు

కానీ ఆమె దురదృష్టం కాబోలు నాల్గు అడుగులు వెళ్ళిందో లేదో ఘోరమైన ఆర్తనాదంతో పాటుగా ఆమె ప్రాణం అనంత వాయువుల్లో కలసి పోయింది

రాఘవతో పాటు అంతా పరిగెట్టారు జాలి పడ్డారు

వారందరిలో యిప్పుడు బాధతో పాటు ఉద్రేకం విప్లవం ఒక్కుమ్మడిగా కల్గినాయి

రాఘవలో విపరీతమైన ప్రబంజనం మొదలయింది

అందర్నీ ఉద్దేశించి – ప్రజలారా! వినండి మన కళ్ళెదుటనే జరిగింది ఘోరం చూసారా! ఊర్లో ఓ ఆసుపత్రి లేక పోవటం వల్ల, పోనీ అది లేక పోయినా బస్సు సౌకర్యాలు విరివిగా లేని కారణంగా ఓ స్త్రీ అమూల్యమైన ప్రాణం బలయింది మనలో ఆవేశం జనించినపుడే మన ప్రజానాయకుల్ని మన సమస్యలు తీర్చమని ఒత్తిడి చేయాలి అందరిలో వుడుకుతున్న ఈ వేడి నెత్తురు తోనే బయలు దేరుదాం మనం పాద యాత్రతోనే వెళ్ళి మన సమస్యలకోసం పోరాటం సాగిద్దాం పదండి' అందరి మనసుల్లో జ్వాలలా ఎగిసే విప్లవం లేపి వురికించాడు

ఏం వేళా విశేషమో కాని రాఘవ మాటలు బాగాయింజక్ట్ అయినాయి పదండంటే పదండని ఆవేశంగా అడుగు ముందుకేసారు

వారి పాదాలు వడివడిగా ఎమ్మెల్యే తిరుమలరావు యింటి వైపు సాగాయి

ప్రజావాహిని చూసి బిత్తర పోయాడు తిరుమలరావు ప్రజల గురించి అసలు ఏ ఆలోచనా

లేని అతనికి తన ఇంటి మీదకి మిడతల దండులా వాలిన వారిని చూస్తుంటే ఉక్కిరిబిక్కిరైనాడు

అందర్నీ తప్పించుకుని రాఘవ తిరుమలరావు దరికి చేరాడు

ఏమైనా దబ్బా అన్నాడు ఎమ్మెల్యే తిరుమలరావు రాఘవ కళ్లల్లో ఎర్రటి జీరలని చూస్తూ భయంగా

ఏమైందా! మా ప్రాంతంలో ఓట్లతో అధిక మెజార్టీతో గెలిచిన ఎమ్మెల్యేవి నువ్వు కాని ప్రతి వ్యక్తికి అందుబాటులో వుండే ప్రయాణ సాధనం బస్సుల్ని ఎక్కువగా ఎందుకు వేయటంలేదు ఈ రోజు బస్సులు అందని కారణంగా వస్తుందనుకున్న వుద్యోగం నష్టేట కలిసింది ఓ నిండు చూలాలు జీవితం బలయింది ప్రతీ మాఘ మూల గ్రామంలో బస్సు సౌకర్యం అని పేపర్లలో వేస్తున్నారు మీ గొంతులిప్పి అరుస్తున్నారు అంతేగాని ఆచరణలో సాధ్యం కావటం లేదు ప్రజల ఒత్తిడి లేనిదే ఏ పని అవదని తెలుసుకుని, ప్రజల తరపు మనిషిగా నేను అడుగు తున్నాను. బస్సులు వేసి మా కష్టాలు గట్టెక్కించండి." అని రాఘవ

కదలి కెరటంలా విరుచుకు పడ్డాడు

జనం అంతా గగ్గోలు

'బస్సులు వేయించాలి బస్సులు వేయించాలి

నినాదాలు మొదలైనాయి ఎమ్మెల్యే తిరుమలరావు ప్రజలకి చేతులెత్తి మొక్కి – నా ప్రజలారా అందరు సల్లగుండాలని నాకు మాత్రముండదా! అయితే మీరెన్ని సార్లివివర్లు సెప్పినా బస్సులు ఏయక పోవటమన్నది కేంద్రం పన్నిన కుట్ర అన్నానమ్మకం నే సెప్పేదేమంటే మన ప్రాంతం ఎనక బడిన ప్రాంతం కాబట్టి ఎంటనే ఈరోజు జర్గిన ప్రమాదాల్ని సెప్పి – సమస్యని ప్రభుత్వం దృష్టికి తెచ్చి మీకు జోలిడు బస్సులు ఏయిస్తానని సత్తెపెమానకంగా సెపుతున్నాను " అని సభ్రమత విధేయత వుట్టి పడేలా చెప్పాడు

అంతా చప్పట్లు కొట్టారు ఎమ్మెల్యే వాగ్దానాల విసురుకి

రాఘవ కూడా పూర్తిగా విశ్వసించాడు

ఈ విషయమై మరల కలుస్తానని చెప్పి రాఘవ ప్రజలందరితో పాటు వెళ్లిపోయాడు

కొన్ని నెలలు గడిచి పోయాయి

జనం ఎప్పటిలాగే పాట్లు పడుతున్నారు బస్సుల యిబ్బంది కొనసాగుతూనే వుంది

అయితే ఈ మధ్యకాలంలో మాత్రం జరిగిన క్రొత్త మార్పు రాఘవ వుద్యోగస్థుడై ఓ యింటి వాడు కావటం

అతనికి వుద్యోగం రావటం గ్రామస్తులందరికీ ఎంతో ఆనందం కల్గించింది అవ్యక్తం కాని సంతోషం మాటల్లో అనేక రీతులుగా కురిపించారు

రోజూ ఆఫీసుకి బస్సులోనే వెళ్లి వస్తున్నాడు రాఘవ

ఆరోజు కూడా అట్లాగే బస్సు కోసం నిలబడ్డాడు అతనితో పాటుగా మందలుగా జనం

ఎప్పటి లాగే బస్సులాపక పోవటం- ఆపినా ఎక్కించక పోవటం వగైరా. వగైరా జరిగాయి

బాబూ! మన ఎమ్మెల్యే గారు బస్సులిసయం ఏం జేసినారు? మన రూటు బాగు పడే యోగం లేదా! సెప్పండి తమరు ఎమ్మెల్యే బాబుని కల్సినారు గందా ఏమైనాది? ఎరుకు నాయుడు లాగా చాలామంది సందేహంగా అడిగారు

"ఇదిగో చూడండి! మన తిరుమలరావుగారి లాంటి సహృదయుడు మరెవరూ వుండరీ రాజకీయ ప్రపంచంలో ఆయన మన సమస్యను పరిష్కరిద్దామని వున్నా ప్రతిపక్షాలు అడ్డు పడుతున్నాయి బస్సులు పడ్డం ✱లలో మాటలా వుంది. అప్పో సొప్పో చేసి ఎట్లాగైనా బండి కొనుక్కోవాలి రాఘవ వారికి బదులిచ్చిన జవాబు అది.

అన్నప్రకారం వారంనాడు రాఘవ రాజదూత్ కొన్నాడు. దానిపై ఆఫీసుకే కాదు బెల్లం లాంటి పెళ్లాన్ని వెంటేసుకుని సినిమాలు 'షికార్లకి తిరుగుతున్నాడు

పాపం బస్సులు వేస్తారన్న ఆశ ఒగ్గేసి జోలిడు కర్చెట్టి, బండి కొన్నాడు రామ రామ అని జాలిగా నిట్టూర్చారు

బస్సుకోసం పెడిగాపులు పడుతున్న ప్రజలు

కాని రాఘవకి ఆ వుద్యోగం ఎలా వచ్చిందని కాని, అతనికి వాహనయోగం ఎలా పట్టిందని కాని ఆ జనానికి తెలీదు

ప్రజల్లో విప్లవం రేకెత్తించి వారిని ప్రజా నాయకుల పైకి ఎలా వుసి గొలపాలో నన్న పార్ములా రాఘవకి తెలుస్తే–

అటువంటి రాఘవలాంటి వారిని తమ రాజకీయ కిటుకులతో ఎలా లొంగతీసు కోవాలో నన్న ఫార్ములా తిరుమలరావుకి తెలుసు

ఆ రూట్లో తిరిగే బస్సుల్లో ఎక్కువ భాగం తిరుమలరావు అనుయాయులవే! క్రొత్త బస్సులు వేస్తే తన వారికి లాభాలు పోతాయని తెలిసిన తిరుమలరావు రాఘవకి కావలసిన ఉద్యోగం యిప్పించటమే కాకుండా – అతని ప్రయాణానికే మాత్రం యిబ్బంది లేకుండా మోటర్ బండి కొనిచ్చి – తన రూటుకి త్రిప్పుకున్నాడు

రాఘవకి కల్గిన సౌకర్యాల వెనుక 'లొసుగు' ఆ పల్లె ప్రజలకేం తెలుసు!

ప్చ్!! □

